Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 1] AMARAVATI, TUESDAY, 6th FEBRUARY, 2024.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 6th February, 2024.

## L. A. Bill No. 1 of 2024

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ADVOCATES' WELFARE FUND ACT, 1987.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Fifth year of the Republic of India as follows:

Short title, and commencement.

**1.** (1) This Act may be called the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Act, 2024.

(2) It shall come into force on such date as the State Government may, by Notification, in the Andhra Pradesh Gazette, appoint.

Amendment of Section 4.

Act No.33 of 1987.

**2.** In the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 (hereinafter referred to as the Principal Act), in section 4,-

(1) for clause (g) of sub-section (3), the following shall be substituted, namely,-

"(g) three members nominated by the Bar Council from amongst its members of whom, one shall be nominated by the Committee as the Treasurer of the Fund. Among the three members, one shall be from Rayalaseema.".

(2) for sub-section (4), the following shall be substituted, namely,-

"(4) A member elected from the Bar Council under clause (g) of sub-section (3) shall hold office for a term of five (5) years or for the duration of his membership in the Bar Council, whichever is less.

In case of extension of the term of the elected members by the Bar Council of India under section 8 of the Advocates Act, 1961 or otherwise, the duration of the elected members shall be till the extended term.

Central Act No.25 of 1961.

In case of constitution of the Special Committee by the Bar Council of India under section 8-A of the Advocates Act, 1961, the members of the Special Committee shall become the members of the Welfare Fund Committee along with other ex-officio members."

Amendment of section 12.

3. In the Principal Act, in section 12,-

(1) for sub-section (1), the following shall be substituted, namely,-

"(1) There shall be printed or cause to be printed by the Commissioner and Inspector General of Registration and Stamps, Andhra Pradesh, in such manner as may be prescribed a combined stamp, superscribed in Telugu language as *"Nyayavadula mariyu vaari Gumasthala Samkshema Nidhi"* each of the value of Rs.250/- (Rupees Two Hundred and Fifty only) through Government Security Printing Press, on an indent placed by the Andhra Pradesh Advocates' Welfare Fund Committee."

(2) in sub-section (2), for the words "rupees hundred", the words and figures "Rs.250/- (Rupees Two Hundred and Fifty only)" shall be substituted.

Substitution of section 12 A.

4. In the Principal Act, for section 12 A, the following shall be substituted, namely,-

"12 A. Apportionment of subscription and the cost of printing of stamps:

(1) Notwithstanding anything contained in section 12, out of the subscription received on stamps worth of Rs.250/-, a sum of Rs.228/- shall be credited to the "Andhra Pradesh Advocates' Welfare Fund" and Rs.22/- shall be credited to the "Andhra

Pradesh Advocates' Clerks' Welfare Fund" and where such a stamp is affixed to vakalat/Memo of Appearance, the provisions of sub-section (2) of Section 12 shall be deemed to have been complied with.

(2) The cost of the printing of the stamps under sub-section (1) of section 12 shall be apportioned between the "Andhra Pradesh Advocates' Welfare Fund" constituted under section 3 of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 and the "Andhra Pradesh Clerks' Welfare Fund" constituted under section 3 of the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund Act, 1992 in the proportioned amount. Act No. 13 of 1992.

5. In the Principal Act, Section 12 B shall be omitted. Omission of section 12 B.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Advocates' Welfare Fund Committee has stated that in view of the bifurcation of the combined State of Andhra Pradesh in the year, 2014 and consequent bifurcation of the erstwhile Bar Council of Andhra Pradesh in the year, 2019, consisting of thirteen (13) districts, the existing section 4 of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 (hereinafter referred to as the Principal Act) has to be amended to nominate three (3) Members to the Andhra Pradesh Advocates' Welfare Fund Committee, from the thirteen (13) districts.

Having regard to the fact that the Bar Council of India has extended the term of the Bar Council beyond 5 years, it is necessary to amend the Act to ensure that the Elected Members of the Bar Council continue in the Committee till the extended term.

The Andhra Pradesh Advocates' Welfare Fund Committee stated that to avoid delay in granting claim amounts to the applicants by the Advocates' Welfare Fund Committee, after expiring the prescribed term of five (5) years to hold office by the Members, Bar Council, it is necessary to amend section 4(4) of the Principal Act, to confirm to the period of the tenure of the Bar Council.

Considering the request and demands from the Advocates' Community for enhancement of benefits under the Andhra Pradesh Advocates' Welfare Fund Act, to generate funds for welfare of Advocates, a new Section 12B was inserted in the Principal Act to introduce *"Nyayavadula Samkshema Nidhi Stamp"* of Rs.20/- which shall be affixed on Interlocutory Applications and Miscellaneous Petitions, vide the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Act, 2023 (Act No.6 of 2023) and the same has come into force with effect from 01.06.2023.

On implementation of Section 12B, certain Bar Associations in Andhra Pradesh have expressed their difficulties in affixing the stamp of Rs.20/- on I.As and M.Ps. Therefore, the Bar Council of Andhra Pradesh has convened a meeting with all the Bar Associations and most of the Bar Associations have suggested to increase the value of the stamp to be affixed on Vakalat / Memo of Appearance from the existing Rs.100/- and to discontinue the affixation of stamp of Rs.20/-. After considering

the suggestions of the Bar Associations, the Bar Council of Andhra Pradesh has passed the following resolution:

"to repeal Section 12B of the Principal Act and to enhance *"Nyayavadula mariyu vaari Gumasthala Samkshema Nidhi Stamp"* value from the existing Rs.100/- to Rs.250/-, in which a sum of Rs.228/- shall be credited to the Andhra Pradesh Advocates' Welfare Fund and Rs.22/- shall be credited to the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund.".

The facts cited under above need immediate intervention, so as to mitigate the hardship faced by the Advocate community by reason of conforming to the requirement of affixing of Rs.20/- on every I.A. and miscellaneous petitions. It is proposed to be replaced by the provision of one time of affixing the stamp of Rs.250/- instead of affixing the stamp of Rs.100/- at the time of institution of filing of the case. Accordingly, Sections 12 and 12A are to be amended, while the existing Section 12B is to be omitted.

After considering the above circumstances, the Bar Council of Andhra Pradesh and the Andhra Pradesh Advocates' Welfare Fund Committee have recommended to amend sections 4(3)(g), 4(4), 12, 12A and to omit section 12B of the Principal Act.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Advocates Welfare Fund Act, 1987 (Act. No.33 of 1987).

This Bill seeks to achieve the above decisions.

**Y.S. JAGAN MOHAN REDDY,**
Hon'ble Chief Minister.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024 authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**Y.S. JAGAN MOHAN REDDY,**
Hon'ble Chief Minister.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Y.S. JAGAN MOHAN REDDY,**
Hon'ble Chief Minister.

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2024, ఫిబ్రవరి నెల, 6వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2024లోని 1వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) చట్టము, 2024 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లోని 4వ పరిచ్ఛేదములో,- 4వ పరిచ్ఛేదమునకు సవరణ. 1987లోని 33వ చట్టము.

(1) ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (జి)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"బార్ కౌన్సిల్ సభ్యులలో నుండి బార్ కౌన్సిల్‌చే నామనిర్దేశము చేయబడిన ముగ్గురు సభ్యులు వారిలో నుండి ఒకరు నిధి కోశాధికారిగా కమిటీచే నామనిర్దేశము చేయబడవలెను. ముగ్గురు సభ్యులలో ఒకరు రాయలసీమ నుండి ఉండవలెను.".

(2) ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (జి) క్రింద బార్ కౌన్సిల్ నుండి ఎన్నికైన సభ్యుడు, ఐదు (5) సంవత్సరముల కాలావధిపాటు లేదా బార్ కౌన్సిల్‌లో అతని సభ్యత్వ కాలముపాటు, ఏది తక్కువైతే దాని పర్యంతము, పదవిని కలిగియుండవలెను.

న్యాయవాదుల చట్టము, 1961లోని 8వ పరిచ్ఛేదము క్రింద లేదా ఇతర విధముగా భారత బార్ కౌన్సిల్‌చే ఎన్నుకొనబడిన సభ్యుల పదవీకాలము పొడిగింపు విషయములో, ఎన్నుకొనబడిన సభ్యుల కాలపరిమితి పొడిగించబడిన కాలావధి వరకు ఉండును. 1961లోని 25వ కేంద్ర చట్టము.

న్యాయవాదుల చట్టము, 1961లోని 8-ఏ పరిచ్ఛేదము క్రింద భారత బార్ కౌన్సిల్‌చే ప్రత్యేక కమిటీ ఏర్పాటు విషయములో, ప్రత్యేక కమిటీ సభ్యులు పదవీరీత్యా ఇతర సభ్యులతో పాటు సంక్షేమ నిధి కమిటీ సభ్యులు కాగలరు.".

3. ప్రధాన చట్టములోని 12వ పరిచ్ఛేదములో,- 12వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ పెట్టిన ఇండెంటుపై ప్రభుత్వ సెక్యూరిటీ ముద్రణాలయము ద్వారా ఒక్కొక్కటి రూ. 250/- విలువ (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే)తో "న్యాయవాదుల మరియు వారి గుమాస్తాల సంక్షేమ నిధి" అని తెలుగు భాషలో పైన వ్రాయబడిన ఒక ఉమ్మడి స్టాంపును, విహితపరచబడునట్టి రీతిలో ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ కమీషనరు మరియు ఇన్‌స్పెక్టరు జనరలు ముద్రించవలెను లేదా ముద్రింపజేయవలెను.".

(2) ఉప-పరిచ్ఛేదము (2)లో "రూపాయలు వంద" అను పదములకు బదులుగా "రూ. 250/- (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే)" అను పదములు మరియు అంకెలను ఉంచవలెను.

12ఏ పరిచ్ఛేదమును ఉంచుట.

4. ప్రధాన చట్టములోని 12ఏ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"12ఏ. చందా విభజన మరియు స్టాంపుల ముద్రణ ఖర్చు :

(1) 12వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికీ, రూ. 250/-ల విలువగల స్టాంపులపై పొందిన చందా నుండి, రూ. 228/-ల మొత్తమును "ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధికి" జమ చేయవలెను మరియు రూ. 22/-లను ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి"కి జమచేయవలెను మరియు అట్టి స్టాంపును వకాలతు/హాజరు మెమోపై అతికించినపుడు, 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని నిబంధనలను పాటించినట్లుగా భావించవలెను.

(2) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్టాంపుల ముద్రణ వ్యయమును, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987లోని 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన "ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి", మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి చట్టము, 1992లోని 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన "ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి" మధ్య దామాషా మొత్తములో విభజించవలెను.

1992లోని 13వ చట్టము.

12బీ పరిచ్ఛేదమును వదిలివేయుట.

5. ప్రధాన చట్టములోని 12బీ పరిచ్ఛేదమును వదిలివేయవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

2014వ సంవత్సరములో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము రెండుగా విభజింపబడిన దృష్ట్యా మరియు 2019వ సంవత్సరములో ఇదివరకటి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ విభజన ఫలితముగాను పదమూడు (13) జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీకి ముగ్గురు (3) సభ్యులను నామనిర్దేశము చేయుటకై ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లో ప్రస్తుతమున్న 4వ పరిచ్ఛేదమును సవరించవలసియున్నదని, పదమూడు (13) జిల్లాలను కలిగియున్న ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ తెలియజేసినది.

బార్ కౌన్సిల్ యొక్క కాలావధిని భారత బార్ కౌన్సిల్ 5 సంవత్సరాలకు మించి పొడిగించిన వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని, బార్ కౌన్సిల్‌కు ఎన్నుకోబడిన సభ్యులు పొడిగించిన కాలావధి మేరకు కొనసాగించుటకుగాను చట్టానికి సవరణ చేయవలసిన అవసరమున్నది.

బార్ కౌన్సిల్ సభ్యులు పదవిని కలిగియుండుటకు ఐదు (5) సంవత్సరముల విహిత కాలావధి ముగిసిన పిదప, న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ ద్వారా దరఖాస్తుదారులకు క్లెయిము మొత్తాలను గ్రాంటు చేయుటలో జాప్యాన్ని నివారించుటకు బార్ కౌన్సిల్ యొక్క పదవీ కాలావధిని ఖాయపరచుటకు ప్రధాన చట్టములోని 4(4) పరిచ్ఛేదమును సవరించవలసిన అవసరమున్నదని, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ తెలియజేసినది.

న్యాయవాదుల సంక్షేమం కొరకు నిధులను కల్పించుటకై ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము క్రింద ప్రయోజనములను పెంచవలెనని న్యాయవాదుల వర్గము నుండి అభ్యర్థనను మరియు డిమాండ్లను పరిశీలించిన మీదట, వ్యాజ్యకాలీన దరఖాస్తు మరియు వివిధ పిటీషన్లపై అతికించవలసిన రూ.20/-ల "న్యాయవాదుల సంక్షేమ నిధి స్టాంపు"ను ప్రవేశపెట్టుటకుగాను ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) చట్టము, 2023 (2023లోని 6వ చట్టము) ద్వారా కొత్తగా 12బీ పరిచ్ఛేదమును చొప్పించుట జరిగినది మరియు అది 01-06-2023 నుండి అమలులోనికి వచ్చినది.

12బీ పరిచ్ఛేదమును అమలుచేసిన మీదట, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని బార్ అసోసియేషన్లు, ఐ.ఏలు మరియు ఎం.పిలపై రూ.20/-ల స్టాంపును అతికించుటలో తమ ఇబ్బందులను వ్యక్తపరచుట జరిగినది. అందుచేత, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ అన్ని బార్ అసోసియేషన్లతో సమావేశమును నిర్వహించినది. అందులో అత్యధిక బార్ అసోసియేషన్లు, వకాలత్/హాజరు మెమోపై అతికించవలసిన స్టాంపు విలువను ప్రస్తుతమున్న రూ.100/- నుండి పెంచమని మరియు రూ.20/-ల స్టాంపు అతికించుటను నిలిపివేయమని సూచించినవి. బార్ అసోసియేషన్ల సూచనలను పరిశీలించిన తరువాత, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఈ క్రింది విధముగా తీర్మానించినది:

"ప్రధాన చట్టములోని 12బీ పరిచ్ఛేదమును రద్దు చేయుటకు మరియు "న్యాయవాదుల మరియు వారి గుమాస్తాల సంక్షేమ నిధి స్టాంపు" విలువను ప్రస్తుతమున్న రూ.100/-ల నుండి రూ.250/-లకు పెంచుటకు అందులో నుండి రూ.228/-ల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధికి జమచేయవలెను మరియు రూ.22/-లను ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధికి జమజేయవలెను.".

పైన తెలిపిన వాస్తవాలు తక్షణ జోక్యం అవసరాన్ని తెలుపుతున్నందున, ప్రతి ఐ.ఏ. మరియు వివిధ పిటీషన్‌లపై రూ.20/-ల విలువ గల స్టాంపును అతికించాలని కోరుట వలన న్యాయవాదుల వర్గము ఎదుర్కొంటున్న ఇబ్బందిని తగ్గించడానికిగాను కేసు దాఖలు చేసే సమయంలో రూ.100/-ల విలువ గల స్టాంపును అతికించుటకు బదులుగా ఒకేసారి రూ.250/-ల విలువ గల స్టాంపును అతికించుట అనే నిబంధన ఉంచుటను ప్రతిపాదించడము జరిగింది. తదనుసారంగా 12 మరియు 12-ఏ పరిచ్ఛేదములను సవరించవలసి ఉన్నది, అదే సమయంలో ప్రస్తుతమున్న 12బీ పరిచ్ఛేదమును వదలివేయవలెను.

పై పరిస్థితులు పరిశీలించిన తరువాత, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ, ప్రధాన చట్టములోని 4(3)(జి), 4(4), 12, 12ఏ పరిచ్ఛేదములను సవరించుటకు మరియు ప్రధాన చట్టములోని 12బీ పరిచ్ఛేదమును వదలివేయుటకు సిఫారసు చేసినవి;

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987 (1987లోని 33వ చట్టము)ను సవరించాలని నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై లక్ష్యాలను సాధించుటకు ఉద్దేశిస్తున్నది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2024లోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీ చేయడానికి అందు నిర్దేశించిన విషయాలకు సంబంధించి మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వానికి ప్రాధికారమిచ్చుచున్నది.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాల కొరకు ఉద్దేశించబడినది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2024ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి

**డా. పి.పి.కె. రామాచార్యులు,**
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.